తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
ఆదివారం 26-5-2024
పేజీలు :8



# బ్లాక్‌మెయిలర్'కు ఓటుతో బుద్ధి చెప్పాలి

**బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎంపీ వద్దిరాజు**


భద్రాద్రి కొత్తగూడెం, మే 25 (నమస్తే తెలంగాణ) : బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే వారికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కొత్తగూడెంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. బ్యాలెట్ పేపర్‌పై సీరియల్ నంబర్ 3కు ఎదురుగా మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాల్సిందిగా పట్టభద్రులకు అవగాహన కల్పించాలన్నారు.



# 'స్థానిక' ఎన్నికలపై దృష్టి

- గ్రామాల్లో పట్టు సాధించేందుకు పార్టీల చర్యలు
- సర్పంచు, ప్రాదేశిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం
- స్థానికంగా బలోపేతంపై బీజేపీ ప్రణాళిక

గ్రామాల్లో పట్టు సాధించేందుకు అన్ని పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాయి. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లోనూ సానుకూల ఓటింగ్ పొందామని భావిస్తున్న భారతీయ జనతాపార్టీలో కొత్త ఉత్సాహం రేకెత్తుతోంది. కరీంనగర్ లోక్‌సభ స్థానాన్ని గతంలో కంటే ఎక్కువ మెజారిటీతో గెలుస్తామని ధీమాతో ఉన్న ఆ పార్టీ నాయకత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారిస్తున్నది. క్షేత్రస్థాయిలో పెరిగిన బలాన్ని నిలుపుకోవడానికి, రాజకీయంగా పట్టు బిగించడానికి గ్రామ సర్పంచులుగా, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలుగా పార్టీ సభ్యులను గెలిపించుకోవాలని ఆ పార్టీ భావిస్తున్నదని తెలుస్తోంది. ఇప్పటికే ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ వాటి సాధన కోసం పార్టీ నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనిలో భాగంగానే వరి కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులకు మద్దతు ధర, అలాగే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేసింది. మండల, జిల్లా స్థాయిల్లో తహసీల్దార్‌లకు, కలెక్టర్లకు రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు సమర్పించింది. వానాకాలం సాగు సందర్భంగా రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పంట రుణాలు అందేలా చూడాలని అందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని ఆ పార్టీ నాయకత్వం భావిస్తు న్నట్లు చెబుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ప్రస్తుత ఎంపీ బండి సంజయ్‌కుమార్ గెలుపొందనున్నారని విశ్వసిస్తున్న పార్టీ నేతలు, శ్రేణులు ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో కేంద్ర మంత్రి పదవి కూడా దక్కుతుందని అంచనా వేస్తున్నారు.




# మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్

**రైతన్నల ఆశలను ఆవిరిచేస్తున్న రాష్ట్ర సర్కార్ సన్నవడ్లనే పండించాలనడం.. అవగాహనా రాహిత్యమే**
**ఆర్నెళ్లల్లోనే కాంగ్రెసోళ్లకు అహంకారం ఎక్కువైంది**

**ఖమ్మం, మే 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి):** అలవికాని హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసగించి అధికారాన్ని చేజిక్కించుకున్నదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో విలేకరులతో హరీశ్‌రావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతుల కాళ్లు మొక్కి వందరోజుల్లో రుణమాఫీ, రైతుభరోసా రూ. 7,500, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని నమ్మించి మోసగించిందన్నారు. వడ్లకు రూ. 500 బోనస్ అడిగిన పాపానికి రైతులకు అవగాహన లేక మాట్లాడుతున్నారని సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అనడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులను అవహేళన చేసే హక్కు



మంత్రికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఆర్నెళ్లు ఐనా పాలనపై పట్టు సాధించలేక ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందన్నారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకూ రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు కేవలం సన్నవడ్లు పండించిన రైతులకేనంటూ మరోమారు మోసగిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పూటకో మంత్రి.. రోజుకో తీరుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. సన్నరకాలను మాత్రమే పండించాలని మంత్రులు చెప్తున్న తీరు.. నోటితో మాట్లాడి.. నొసటితో వెక్కిరించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.

# ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డి

**ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్**

**టేకులపల్లి, మే 24 :** సమస్యలపై ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియానాయక్ గ్రాడ్యుయేట్లకు విజ్ఞప్తి చేశారు. రాకేశ్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం సులానగర్, బిల్లుడుతండా, కొండంగలబోడు, మద్రాస్‌తండా తదితర గ్రామాల్లో సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్‌గౌడ్‌లతో కలిసి ఆమె విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు జర్పుల లచ్చునాయక్ పాల్గొన్నారు.



# పదేళ్లు ప్రజలను మోసం చేసిన ఘనత టీఆర్ఎస్ దే

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు**



**మధిర మే 25 ప్రజా జ్యోతి :** బూటకపు హామీలతో పదేళ్లు ప్రజలను మోసం చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు విమర్శించారు శుక్రవారం బోనకల్ లోని జరిగిన బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం లో టిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అధికారం వచ్చిన నాలుగు నెలల్లోనే అప్పుల రాష్ట్రం గా ఇచ్చిన ప్రభుత్వంలో అన్ని రకాల వనరులు సమకూర్చుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు కళ్ళుండి చూడలేని టిఆర్ఎస్ నాయకులకు ఒక్క బస్సు పథకమే కనిపిస్తుంది అని దుయ్యబట్టారు. 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం, 4.5 లక్షల గృహ నిర్మాణాలు మంజూరు, మరియు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆగస్టు లోని ఒకేసారి 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ. ఇవి అన్ని బీఆర్ఎస్ పార్టీ వారికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు బిఆర్ఎస్ పాలనలో మీడియా మిత్రుల మీద దాడులు , వారి మీద బెదిరింపులు కేసులు దాడులు హత్యలు జరిగాయని ఆయన గుర్తు చేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పత్రిక స్వేచ్ఛ పూర్తిస్థాయిలో అమలు జరుగుతుందన్నారు జర్నలిస్టులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన గృహాలు కట్టించి కాలనీలుగా నిర్మించి ఇస్తానని తానే స్వయంగా కుర్చీ వేసుకొని కూర్చుని ప్రత్యేక శ్రద్ధ తో తాను ఇచ్చిన హామీని నెరవేర్చుతాను అని అనేక పర్యాయాలు వేదిక మీద కెసిఆర్ అన్నారు.ఆరోజు ఆ హామీని నెరవేర్చితే ఈరోజు వారికి ఈ ఇబ్బందులు వుండేవా అని ఆయన ప్రశ్నించారు మీరు ఇచ్చిన హామీలు అన్ని తప్పారు కాబట్టే ప్రజలు మీకు బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెడితే నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఏమి చెయ్యలేదు అని మాట్లాడుతుంటే ప్రజలు మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు అని అన్నారు నిరుద్యోగ భృతి గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని నిరుద్యోగ భృతి ఇస్తాం అని చెప్పి 10 సంవత్సరాల పాటు మోసం చేసిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తాం అని చెప్పి మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు అసలు 46 జీవో తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుద్యోగుల ఉసురు పోసుకుంది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని ఈ సందర్భంగా ఆయన విమర్శించారు ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్ష హోదాను బాధ్యతగా నిర్వర్తించాలని ఆయన హితబోధ చేశారు



# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి.

**కారేపల్లి, మే 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలోనిపలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి ఎం. విజయ నిర్మల శనివారం తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో బిల్లు, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, రైతులకు బిల్లులు ఇచ్చేటప్పుడు రైతు సంతకాలు తీసుకోవాలని, పివోఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని వారి దుకాణాలలో ఎరువుల అమ్మకాలను నిలుపుదల ఉత్తరాలు జారీ చేస్తామని హెచ్చరించారు. విత్తన డీలర్లను నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, లైసెన్స్ కంపెనీల విత్తనాలు మాత్రమే అమ్మాలని, బిజి 3 విత్తనాలు నిషేధం ఉన్నందున అటువంటి పత్తి విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. ఉమామహేశ్వర్ రెడ్డి , కారేపల్లి సొసైటీ సీఈవో హనుమంతరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచముఖి ఆంజనేయ స్వామికి ఘనంగా జలాభిషేకం

**పెద్ద ఎత్తున హాజరైన మాలదారులు భక్తులు**



**మధిర మే 25 ప్రజా జ్యోతి :** మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ మాల దీక్ష దారులు శనివారం గురుస్వామి మల్లవరపు వాసు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వారికి జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామస్తులు మహిళలు భక్తులు హైస్కూల్ దగ్గర నుంచి స్వామి వారికి దేవస్థానం వరకు జలబిందులు తీసుకొని స్వామివారి దేవస్థానం నందు జలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింద ఈ సందర్భంగా వాసు స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎక్కడలేని విధంగా మడుపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి యొక్క కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు

# పోడు సమస్య పరిష్కరించాలని సాగుదారు లు నిరసన.

**ఎమ్మెల్యే చొరవతో నిరసన విరమణ.**

**కారేపల్లి, మే 25, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాలకు సంబంధించిన పోడు సాగుదారులు తాము సాగుచేసిన పోడు భూమి వివాదం పరిష్కరించాలని కోరుతూ పది రోజులుగా మకాం వేశారు. రైతులు శనివారం పోడు భూముల వద్ద తమ నిరసనను తెలిపారు. గత కొన్ని నెలలుగా ఈ సమస్య పరిష్కరించాలని అటవీ అధికారులకు తో మొరపెట్టుకున్న ఎవరూ పట్టించుకోవడంలేదని సాగు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ సీజన్ ఆరంభ సమయంలో అటవీ అధికారులకు ,సాగు రైతులకు మధ్య వివాదం చోటు చేసుకుంటుంది. ఈ విషయమై పలువురు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కు సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అటవీ అధికారులతో, రైతులతో మాట్లాడి ఈ వివాదం ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పరిష్కరించే విదంగా కృషి చేస్తానని తెలపడంతో పోడు సాగు రైతులు తమ నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కిసాన్ కేత్ అధ్యక్షుడు కడియాల సుధాకర్, సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**కాంగ్రెస్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్**



**తిరుమలాయపాలెం, మే 25, ప్రజా జ్యోతి :** ఖమ్మం- నల్గొండ - వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ పిలుపునిచ్చారు. బ్యాలెట్ పేపర్ పై సీరియల్ నం 2 లో తీన్మార్ మల్లన్న పేరు ఎదురుగా వున్న గడిలో 1 నంబరు రాసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన కోరారు. గత ఎన్నికల్లో అధికార బీఎర్ఎస్ తన అభ్యర్థి తన విద్యా సంస్థల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసి ఓటు వేయించుకొని గెలుపొందారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ తరపున పోరాడే గొంతుక తీన్మార్ మల్లన్న ను బరిలో నిలిపామని ఆయన్ను ఘన విజయంతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లు కు పిలుపు నిచ్చారు. నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చే ప్రతినిధిగా మల్లన్న తన వాణి వినిపిస్తారని ఆయన అన్నారు.

# టిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి



**తిరుమలా యపాలెం, మే 25, ప్రజా జ్యోతి :** టిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బి ఆర్ ఎస్ మండల మైనార్టీ నాయకులు షేక్ చందు శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రం లో విలేకరులతో మాట్లాడుతూ... బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో అధికారులని ప్రజాప్రతినిధులను బెదిరించి అక్రమాలకు పాల్పడిన తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు ఈనెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు, నిరుద్యోగులకు, సామాన్య ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూస్తూ మౌనం వహిస్తు అందరినీ మోసం చేసిన తీన్మార్ మల్లన్న ప్రజల పక్షాన ఎక్కడ పోరాడాడని ప్రశ్నించారు. ప్రజా సమస్యలను వెలిగెత్తి చాటే పట్టభద్రుల సమస్యలను పరిష్కరించే నాయకుడు, ప్రజల మనిషి, ప్రజా సేవకుడు రాకేష్ రెడ్డి కి నిరుద్యోగ యువత మద్దతు ప్రకటించి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి, అవకాశవాద రాజకీయ నాయకులకు గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

## గోల్డ్ మెడల్, ఇంటర్నేషనల్ ఆర్ట్ ఎగ్జిబిషన్ అవార్డులు సాధించిన నాగేంద్రబాబు



**తల్లాడ, మే 25 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన నాయకులు మాగంటి శ్రీను కుమారుడు మాగంటి నాగేంద్రబాబు హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ఆర్ట్స్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన నేషనల్ ఆన్లైన్ పెయింటింగ్ కాంపిటీషన్లో గోల్డ్ మెడల్, సర్టిఫికెట్, ఇంటర్ నేషనల్ ఆర్ట్ ఎగ్జిబిషన్లో పలురకాల అవార్డులు సాధించారు. సామాన్య కుటుంబం నుండి వచ్చి జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్, ఇంటర్నేషనల్ స్థాయిలో పలురకాల అవార్డులు సాధించిన నాగేంద్రబాబుని పలువురు అభినందించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి.

**సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు.**



**సత్తుపల్లి. మే.25(ప్రజా జ్యోతి) ఆర్. సి.:** సోమవారం జరగనున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతపండు నవీన్ ను గెలిపించాలని ,సత్తుపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు పట్టణంలో ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి తీన్మార్ మల్లన్న ఓటు వేసే అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు .

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

**విద్యావంతుల సమస్యలకు పరిష్కారం అవుతుంది**

**యంగల అమరయ్య**



**బోనకల్, మే 25.ప్రజా జ్యోతి:** పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తే మేధావులైన మానవ వనరులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం చేసి వారి సమస్యలను పెద్దల సభలో ప్రస్తావించి పరిష్కారం చేయగలరని జిల్లా దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ భాద్యులు యంగల అమరయ్య శనివారం పత్రికా ప్రకటనలో తెలియచేశారు,గత తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఉన్నత చదువులు చదివిన 35 సంవత్సరంలు దాటిన నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడిందని, తద్వారా వయోపరిమితి దాటి ప్రస్తుత ఉద్యోగ నోటిఫికెషన్స్ లకు అనర్హులయ్యారన్నారు,తెలంగాణ సెంటిమెంట్ ను అడ్డం పెట్టుకొని తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ను చిన్నా భిన్నం చేశారని,దీర్ఘ కాలికంగా కట్టే ప్రాజెక్టులను స్వల్ప కాలంలో కట్టి కాళేశ్వరం కుంగి పోవడానికి కారకులయ్యారని కాగ్ నివేదికలను సహితం పెడచెవిన పెట్టారని, ఆర్థిక దోపిడికి పాల్పడ్డారని గుర్తు చేశారు,ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయటం ద్వారా చట్ట సభలలో విద్యావంతులు సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.

# సామేలు కు సిపిఐ ఘన నివాళి

**-నివాళులర్పించిన పోటు.**

**బోనకల్, మే25, ప్రజా జ్యోతి:** మండలంలోని కలకోట గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త యంగల సామేలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఆయన సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా సామేలు చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, బెజవాడ రవి, తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ. తూము రోషన్ కుమార్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావును, వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుదిశ్వాస విడిచేవరకు సామేలు నిబద్ధతతో కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేశాడన్నారు. నీతి, నిజాయితీ మారుపేరు సామేలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, కోట రాంబాబు, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు బంధం శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్



జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా బొమ్మినేని కొండలరావు, సిపిఐ నాయకులు పావులూరి మల్లికార్జున్ రావు, దూసరి గోపాలరావు, షేక్ రహీం, యంగల పెద్దరమేష్, మాతంగి శ్రీనివాసరావు, బలుగూరి అచ్చయ్య, తోటపల్లి ఆనందరావు, బుర్రి నాగేశ్వరరావు, గుడిదే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తమ్మారపు బ్రహ్మం, యంగల అమరయ్య, యంగల దయామణి, పారా రామ్మోహన్ రావు, పారా రమాదేవి, ఎంఆర్ పిఎస్ నాయకులు కోట హన్మంతరావు, తాటికొండ వెంకటర్నతం తదితరులు పాల్గొన్నారు..

# నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి

**కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి**

**కూసుమంచి మే 25 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులకు నకిలీ విత్తనాలు ఇతర అంశాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలోని పెరిక సింగారం, గోరీలపాడు తండ , రాజుపేట బజార్ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా ఇంటింటికి తిరిగి విత్తనాలు అమ్మినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని సూచించారు. విత్తనాలను కచ్చితంగా లైసెన్స్ పొందిన డీలర్ వద్ద నుండి మాత్రమే తీసుకోవాలని, విత్తనాల బిల్లుపై రైతు పూర్తి పేరు, వారు కొనుగోలు చేసిన విత్తనం, కంపెనీ, వెరైటీ , లాట్ నెంబరు, గడువు తేదీ మొదలైన అంశాలను సరిచూసుకోవాలని తెలియజేశారు. ఈ బిల్లులను మరియు ఖాళీ విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. రైతులు తొందరపడి ప్రత్తి గింజలను విత్తకూడదని , కనీస వర్షపాతం 60 మిల్లీమీటర్లు



ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని సూచించారు. అదేవిధంగా మట్టినమూన పరీక్ష యొక్క ప్రాముఖ్యత, జీవన ఎరువులు ఉపయోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వేసవి లోతు దుక్కులు మొదలగు అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేశవాపురం, చింతల తండా, నరసింహుల గూడెం ,తురకగూడెం, లింగారం తండా, గట్టుసింగారం, గైగొల్లపల్లి, రాజుపేట, పోచారం, ముత్యాల గూడెం గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక కొత్త తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి**



**కూసుమంచి మే25 ప్రజా జ్యోతి :** నిరంతరం ప్రజాక్షేత్రం లో ఉంటూ గత 10ఏళ్ల నిరంకుశ పాలనలో సామాన్యుల సమస్యలపై పోరాడుతూ ప్రశ్నించే గొంతుకగా నిలిచిన నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టబద్దుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న పట్టబద్దుల నిరుద్యోగ యువతీ యువకులు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజల పక్షాన నిలబడుతూ అందరికీ సమన్యాయం దక్కాలని ఉద్దేశంతో జర్నలిస్టు వృత్తిలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అని అన్నారు. గతంలో నిజాన్ని నిర్భయంగా ప్రశ్నించే వ్యక్తి మల్లన్న పై గత తెరాస ప్రభుత్వం ఆయనను వ్యక్తిగతంగా మానసికంగా అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసిన విషయం నిరుద్యోగులకు పట్టబద్ధులకు గమనించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక నీళ్లు, నిధులు నియామకాలు అనే మోసపూరిత మాటలతో అధికారులకు వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం టిఎస్పీ ఎస్సీ ద్వారా నిర్వహించే పోటీ పరీక్షలు ప్రశ్నాపత్రాలు లీకే చేస్తూ నిరుద్యోగుల కష్టాలని వారి కలలుని విచ్చిన్నం చేసింది అని అన్నారు. అయినా కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలు గత అసెంబ్లీ ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెట్టిన కూడా మళ్లీ పట్ట భద్ర ఎన్నికల్లో నిరుద్యోగులను మభ్యపెడుతున్నారని అన్నారు. గత 10 ఏళ్ల ప్రశ్నించే గొంతుకులను అణిచివేసిన చరిత్ర గత పాలకులదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఉన్నంత విద్యావంతులు పట్టభద్రులు సరైన నిర్ణ యాన్ని ఎంచుకొని ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టబద్దుల స్థానంలో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతను కేటాయిస్తూ ఆశీర్వదించాలని ఆయన కోరారు.

# తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు నున్నా వత్ బిక్షం నాయక్**



**కూసుమంచి మే25 ప్రజా జ్యోతి :** ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సిపిఐ సిపిఎం టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ అలియాస్( చింతపండు నవీన్) పట్టభద్రుల తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించవలసిన అవసరం ఉందని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు నునా వత్ బిక్షం నాయక్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక మన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రతి సమస్య పట్ల అవగాహన కలిగి నిత్యం ప్రజా సమస్య పై పోరాడే నాయకుడు మంచి సేవ భావం కలిగిన వ్యక్తి అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 హామీలలో 05 హామీలను ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్నామని మిగిలిన రైతు రుణమాఫీ ఆగస్టు 15వ తేదీ లోపు చెల్లిస్తామని స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం క్యాలెండర్ విడుదల చేస్తామని , కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రభుత్వంలో ఇప్పటికీ రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని రానున్న రోజులలో మరిన్ని నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. నిరుద్యోగుల పట్ల ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేసి ముందుకు సాగుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం .బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నిరుద్యోగులకు ఉద్యోగాలు చేసింది ఏమీ లేదన్నారు. మూడు జిల్లాలో పట్టభద్రులు బిఆర్ఎస్, బిజెపి ఈ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరమైన ప్రజాపాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాదినతో ద్వారా అత్యధిక మెజార్టీతో విజయం అందించాలని పట్టబద్ధులైన మేధావులను ఉద్యోగాలను యువతి యువకులను కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు నున్నావత్ బిక్షం నాయక్ ఓటర్లను అభ్యర్థించారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా విసృత ప్రచారం

**ఎల్ హెచ్ పి ఎస్.ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్.**



**కల్లూరు మే 25(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని హనుమా తండా గ్రామంలో కల్లూరు మండల అధ్యక్షుడు బానోతు నందు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్ దశరథ్ నాయక్. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ ప్రజలపక్షాన తన గళం విప్పుతూ ప్రజా వ్యతిరేక పాలకులను నిలదీస్తున్న తీన్మార్ మల్లన్న శాసన మండలిలో అడుగుపెట్టేందుకు అన్నివిధాలా అర్హుడని నాయక్ అన్నారు. ఖమ్మం,వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ యువజన సంగం ఆధ్వర్యంలో ఉద్యోగులు,ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న గ్రాడ్యుయేట్స్ వద్దకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. గుగులోతు. కృష్ణ నాయక్. పెనుబల్లి మండల అధ్యక్షుడు. పండు నాయక్. కల్లూరు మండల అధ్యక్షుడు నందు నాయక్. తలాడ మండల అధ్యక్షుడు. భూక్య రవి నాయక్. బరమావత్ మంగు నాయక్ కృష్ణా నాయక్. రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి

**కూసుమంచి మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి**



**కూసుమంచి మే25 ప్రజా జ్యోతి :** వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు తమ ఓటు వేసే సందర్భంగా చెయదగినవి, చేయకూడనివి అంశాలపై కూసుమంచి మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డివివరంగా తెలిపారు. ఓటర్లు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్ తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయులెట్ స్కెచ్ మాత్రమే ఉపయోగించాలి అన్నారు. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థి ఎదురుగా 1, లేదా 2, లేదా 3, లేదా 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనవలసి ఉంటుందని చెప్పారు. మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1వ అంకెను ఒక అభ్యర్థికే ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు .ఎంతమంది అభ్యర్థి పోటీలో ఉన్నప్పటికీ బ్యాలెట్ పేపర్లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు ఎదురుగా 1,2,3,4 వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలని వెల్లడించారు .ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3 మార్కు చేయవచ్చు అని పేర్కొన్నారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలను వారు వివరిస్తూ బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1 సంఖ్య ఇవ్వకూడదని, అలాగే బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయటం లేదా ఇనిషియల్ చేయటం, పేరు అక్షరాలు వంటివి రాయకూడదని వెల్లడించారు. ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని, పదాల రూపంలో వన్, టూ, త్రీ, అని రాయకూడదని స్పష్టం చేశారు. బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్కెటింగ్ చేయటం లేదా, ఇంటూ మార్పు పెట్టడం వంటివి సైతం చేయకూడదని వివరించారు .ఒకే అభ్యర్థికి రెండు ప్రార్ధనత ఇవ్వకూడదని, ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2, సంఖ్యలు వేయకూడదని వెల్లడించారు అంతేకాక బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3,4,5, అంకెలు వెయ్యాలని అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తులు వచ్చేలా నెంబర్ మార్పు చేయకూడదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# మల్లేష్ పై చర్యలు తీసుకోవాలి.

**బాధితురాలి కుటుంబం డిమాండ్.**

**కారేపల్లి, మే 25, ప్రజాజ్యోతి:** కేసు విచారణకని మా ఇంటికి వచ్చి అసభ్యంగా ప్రవర్తించిన డ్రైవర్ మల్లేష్ పై చర్య తీసుకోవాలని కోరుతూ శనివారం మేకల తండా కు చెందిన బానోత్ వాణిస్వరి కారేపల్లి సిఐ కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు మేకల తండా కు చెందిన శనివారం బానోత్ రమేష్ రవి లతోపాటు బానోత్ రాజేష్ లకు సంయుక్తంగా తీసుకున్న బ్యాంకులో గోల్డ్ లోను వివాదం నెలకొన్నది. ఈ విషయమై రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించేందుకు కారేపల్లి ఎస్సై మేకల తండా వెళ్ళాడు. డ్రైవర్ మల్లేష్ ను పిలుచుకో రమ్మని బానోత్ రాజేష్ ఇంటికి వెళ్లగా మల్లేష్ తన చెయ్యి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించారని బాధితురాలు సిఐ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సీఐ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామన్నారు, దీనికి సంబంధించి విచారణ నిర్వహించి అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల అన్ని ఏర్పాట్లు పూర్తి

**పరిశీలించిన తాహాసిల్దార్,ఎంపీడీఓ**

**బోనకల్, మేద25, ప్రజా జ్యోతి:** శాసనమండలి ఉప ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు. శనివారం బోనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 283 ,284 లను ఎంపీడీఓ లకావత్ రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పున్నం చందర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మొత్తం 1971 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో 1292 మంది పురుషులు, 679మంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి కావలసిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జి లక్ష్మణ్ ఉన్నారు.

## సమస్యలపై పోరాడగల సమర్థుడు రాకేష్ రెడ్డి.

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి.**

**ఎంపీపీ మాలోత్ శకుంతల.**

**కారేపల్లి, మే 25, ప్రజా జ్యోతి:** బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాలసత్యనారాయణలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గ్రాడ్యుయేట్స్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యావంతుడు ప్రశ్నించే మనస్తత్వం కలిగిన రాకేష్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా శాసనమండలిలో ప్రజల గొంతుకనీ వినిపించే అవకాశం కల్పించిన వారవుతామని అన్నారు. ప్రజా సమస్యలపై ఖచ్చితమైన వైఖరితో పోరాటం చేయగల సమర్థుడు రాకేష్ రెడ్డి అని,ఏది మంచో ఏది చెడో పూర్తి అవగాహన కలిగిన పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును రాకేష్ రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనివారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ ప్రెసిడెంట్ దారవత్ మంగీలాల్,మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్,తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలలో మల్లన్న గెలుపు ఖాయం

**ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త కంకణం కట్టుకోవాలి**

**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలి**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎండి కలీం**



**కూసుమంచి మే25 ప్రజా జ్యోతి:** ఈనెల 27న జరగనున్న ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎండి కలీం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని ఎంతో ఆశతో ఉన్న నిరుద్యోగులకు గత పది సంవత్సరాలుగా న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు నియామక పత్రాలు అందజేశారని పేర్కొన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. పరీక్షలు రాసి ఉద్యోగుల రాక ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసటగా నిలిచారని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఉద్యోగ నియామకాలు ప్రధానమైనవని దీని అమలుపరిచే సత్తా కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. ఆరు నెలలుగా కానీ ప్రభుత్వంపై పది సంవత్సరాలు పాటు పాలించిన వారు విమర్శలు చేయటం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేశారు. పట్టభద్రులు, విద్యావంతులు, ఉద్యోగాలు మంచి నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు**



**తిరుమలాయపాలెం, మే 25, ప్రజా జ్యోతి :** 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కామ్రేడ్ కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. రాయల వెంకట్ నారాయణ భవనం పిండిప్రోలు లో జరిగిన సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ మండల విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య వక్తగా పాల్గొని పై విధంగా అన్నారు. ఈ సభ మాస్ లైన్ మండల నాయకుడు పుసులూరి గిరి అధ్యక్షతన జరిగిన ఈ జనరల్ బాడీ లో కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం, నలగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అర్హత కలిగిన పేదలందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని, ఇండ్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని, మహిళలకు 2500 రూపాయలు ఇస్తానన్న హామీ అమలు చేయాలని, చదువుకున్న నిరుద్యోగులకు నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి 15000 రూపాయల హామీని అమలు చేయాలని, తక్షణమే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కామ్రేడ్ తిమ్మిడి హనుమంతరావు, తిరుమలాయపాలెం మాస్ లైన్ మండల కార్యదర్శి కామ్రేడ్ సోమనపల్లి వెంకటేశ్వర్లు, మాస్ లైన్ పాలేరు డివిజన్ నాయకులు ఎద్దపల్లి నవీన్, బానోతు శంకర్, గొడుగు విజయ్, మండల నాయకులు పిఒడబ్ల్యూ పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని, మీగడ సత్యం, వెన్నబోయిన శ్రీనివాసరావు, నామ అప్పారావు, సుంచు వెంకన్న, రాయిండ్ల చిరంజీవి, తుపాకుల నాగేశ్వరరావు, ఫసలాది వెంకన్న, పోలే పొంగు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లోబిజెపి అభ్యర్థిని గెలిపించాలి

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్**



**తిరుమలాయపాలెం, మే 25, ప్రజా జ్యోతి :** పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని కాకరవాయి, జూపెడ, పైనంపల్లి, రఘునాథపాలెం ఆయా గ్రామాల్లో గ్రాడ్యుయేట్స్ ను కలిసి అందరు కూడా బిజెపికి ఓటు వేసి మొదటి ప్రాధాన్యత ఓటు ప్రేమేంద్ర రెడ్డికి వేసి గెలిపించాలని ఆయన కోరారు కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను ఈ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ఇప్పుడున్న కాంగ్రెస్ ఒక బ్లాక్ మెయిలర్ అయినా తీన్మార్ మల్లన్నకు టికెట్ ఇచ్చి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగుల అవకాశం కల్పిస్తామని మోసపూరితమైన హామీలు ఇచ్చి మోసం చేసిన... యువతకు అండగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు యువత శాంతితంగా ఆందోళన చేస్తుంటే అడ్డుకొని లాటి చార్జి చేసి అక్రమ అరెస్టులు చేశారని ఆయన ఆరోపించారు మే 27 జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల పేమేంద్ర రెడ్డి కి ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా మండల నాయకులు దార మల్ల ఉపేందర్, సిరికొండ మధుసూదన్, పోలికపొంగు మల్సూరు, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.